నీ ఆత్మ విషయవై ఏమి చేయుదువు?

నా ఆత్మ మాటయా?

దానిని గురించి నేనెన్నడునూ ఆలోచించలేదే!

నా శరీరము, నా కీర్తి ప్రతిష్టలను గూర్చి ఆలోచింతునే కాని నా ఆత్మను గూర్చియా.. లేదు, లేదు. అది మనస్తత్వవేత్తలు, మత నాయకులు చింతించవలసిన విషయము.

పైన చెప్పినదే మీ జవాబైనచో ఈ క్రింది అంశములను గూర్చి చదువుటకు కొద్ది నిమిషములు వెచ్చించగోరుచున్నాను.

ప్రతి మానవునిలోను ఒక ఆత్మయున్నదనునది నిర్వివాదాంశము. "మాటలాడు మనస్సాక్షియే" మనలో అంతరాత్మ ఉన్నదనుటకు ఒక స్పష్టమైన నిదర్శనము.అదియే తప్పొప్పుల భేదమును మనకు తెలియజేయు స్వరము. మనము తప్పించుకొన జాలని మహోన్నతుడైన దేవుడు ఒకడున్నాడు. ఆయన విశ్వమునంతయు ఏలుచున్నాడు అనులోతైన జ్ఞానము మనకున్నది.

దేవుని గూర్చి మరింతగ గ్రహించుటకు రెండు మార్గములున్నవి. మొదటిది "ప్రకృతి". నేర్పరియైన సృష్టికర్త వ్రేలిముద్రలు ప్రకృతిలో ప్రతిచోటను కన్పించును. మన శరీరము, ప్రపంచము, చివరికి విశ్వమంతయును యే లోపమును లేక చక్కగా అమరియుండుట చూచినప్పుడు వీటికి రూపునిచ్చిన మానవాతీత శిల్పకారుడొకడున్నాడని స్పష్టమగుచున్నది. రెండవది దేవుడు తన వాక్యమయిన "బైబిలు" ద్వారా మానవవాళికి తనను తాను ప్రత్యక్ష పరచుకొనుచున్నాడు. ఈ లోకములోను ఆ తరువాతను ఈ జీవిత పరమార్థమును గూర్చి మనకు సొంత ఆలోచనలు, తత్వములు ఉండవచ్చును. అయినను ఒక్క విషయమును మాత్రము జ్ఞాప్తియుండుంచుకొనవలయును. అదేమనగా మనము ఒకేసారి మాత్రమే జీవించి, ఒకసారి మాత్రమే మరణింతుము. అప్పుడు సృష్టికర్తను సంధింతుము. ఈ భూలోకములో మన ఉనికి కేవలం అదృష్టము లేక ప్రాప్తి, భాగ్యము కాదు. ఒక ఉద్ధేశముతో మనవిచట ఉంచబడినాము. ఒక ఉద్ధేశముతో ఈ లోకమును విడిచిపెట్టుదుము. ఎందుకనగా ఆయనయే మన సృష్టికర్త, పోషకుడు. కావున మన విధేయతపై ఆయనకు సర్వాధికారములున్నవి. "మోసపోకుడి, దేవుడు వెక్కిరించబడడు. మనుషుడు యేమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతి 6:7) ఈ లోకములో మనము జీవించు స్వల్పకాలము మాత్రమే మనకున్న "ఒకే ఒక" సమయము. మన శరీరమొకనాడు సమాధిని చేరును. అయితే మన ఆత్మ మాత్రము నిత్యము జీవించును. ఈ అద్భుత సత్యముపై మనము దృష్టి నిలుపవలెను. లోకమీ సత్యమును అపహాసింపవచ్చును. కాని దేవుడు తన వాక్యములో "మనుష్యులొక్కసారే మృతినొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పువచ్చును." (హెబ్రీ 9:27) అని చెప్పెను. అంత్యకాలములో తీర్పు దినమున మన శరీరాత్మలు యేకమగును.

ఉచితముగా విదేశీయాత్ర చేయుటకు ఒకే ఒక అవకాశము నీకెవరైనను యిచ్చిరనుకొనుము. ఆ ప్రయాణమునకవసరమైన పాస్‌పోర్టు, మిగిలిన పత్రాలు సమకూర్చుకొనుటకు నీవు తగినంత సమయము వెచ్చించవా? నీవు వెళ్లే స్థలము, అక్కడ చూడదగిన ప్రదేశములను గూర్చి నీవు తెలుసుకొందువుకదా? నీవు సరైన సమయానికి సరిగా సిద్ధపడి విమానాశ్రయము చేయబోతున్నావు. నిన్ను వెళ్లుమని అడుగుట కాదు గాని, నీవక్కడికి తప్పక వెళ్లవలెను. నీ ప్రయాణ అంతములో సర్వశక్తుడైన దేవుని కలుసుకొనున్నావు. ఆయన న్యాయవంతుడు. పరిశుద్ధుడు, భూమ్యాకాశములను సృష్టించినవాడు. ఆయన మనలనూ మన ప్రపంచాన్ని లోపరహితంగా చేశాడు. అయితే ఇట్టి సంపూర్ణతను పాపం ద్వారా మనము నాశనము చేశాము. ఈ దేవున్ని మనం ఖచ్చితముగా కలుసుకొనవలసి ఉన్నది.

నీ విషయములో నీవు యధార్థవంతుడుగా ఉండుము. నీ ప్రయాణము ముగిసిన పిదప శాంతియుతముగా యిట్టి దేవుని ఎట్లు కలుసుకొనగలవు? దీనికి దేవుడొక మార్గమును సిద్ధపరచెను. దేవుని వాక్యమయిన బైబిలు గ్రంథములో నీవీ మార్గమును గురించి తెలుసుకొనగలవు. లేఖనములు యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోదించుచున్నారు.

అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" (యోహాను 5:39) బైబిలులో దేవుని ప్రియకుమారుడైన యేసు క్రీస్తును గూర్చి మీరు తెలుసుకొనగలరు. పాపుల కోసమై మరణించుట కొరకు, ఆయన ఈ లోకమునకు వచ్చెను. తన తండ్రి అధికారపూర్వకముగా అడిగిన వాటన్నిటిని ఆయన నెరవేర్చెను. తన మరణము ద్వారా యేసు తన తండ్రికి సంపూర్ణ విధేయతను చూపెను. దేవునితో మనము సమాధానపడుటకు ఆయన చూపిన విధేయత, మరియు ఆయన మరణము మార్గమును తెరిచెను. నిన్ను రక్షించుటకు సమర్థుడై, ఆ వనిచేయనిష్టవడుచున్న తన కుమారుని యందు విశ్వాసముంచుమని నిన్ను పిలుచుచున్న తండ్రియైన దేవుని పిలుపును గూర్చి బైబిలులో చదువగలవు. ఆయనయందు విశ్వాసముంచుట ద్వారా నీవు నిజమైన శాంతిని పొంది దేవునితో సమాధానపడగలవు. ఆయన ద్వారా మాత్రమే నిత్యజీవమును పొందగలవు. దేవుని వాక్యములో నరకమును గూర్చి సహితము చదువుదువు. దేవునికి అవిధేయులై, క్రీస్తును విశ్వసింపని వారు వేదన శ్రమలననుభవించు స్థలమిది. ఈ రెండు గమ్యములు మన యెదుట నుంచబడినవి. వీటినెంచుకొనుటకవసరమైన జ్ఞానము, నడిపింపుల కొరకు ప్రార్థించుమని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు. (యాకో 1:5-6) కృప చూపుమని యేసు నామమున ప్రార్థించుము. ఆయనయందు నమ్మిక యుంచుటకు కావలసిన విశ్వాసము కొరకు ప్రార్థించుము. మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు... ఇది దేవుని వరమే" (ఎఫెసి 2:8) దేవునికి ఆయన వాక్యమునకు లోబడుటకు ప్రయత్నించుము. దేవుడు ప్రేమించువానిని ప్రేమించి, ఆయన ద్వేషించువాటిని ద్వేషించుట నేర్చుకొనుము.

చివరిగా ప్రియ చదువరీ, బహుశ నీకిది ఆఖరి హెచ్చరిక కావచ్చును. జీవితము పరుగు తీయుచునే యుండును. మనము ఎరిగిపోవుదుము. (కీర్త 90) దేవుని గూర్చియు రానున్న జీవితమును గూర్చియు ఊహాగానములపై ఆధారపడకుము. దేవుని వాక్యమును నమ్మి దానిని నీ స్థిరమైన పునాదిగ చేసికొనుము.

"భక్తి హీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులు మానవలెను. వారు యెహోవావైపు తిరిగిన యెడల ఆయన వారి యందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును". (యెషయా 55:7)

A.V.

ఆత్మ

మానవుడు తన ఆత్మను రక్షించుకొనినచో అతడు యేమి కోల్పోయినను ఫరవాలేదు. అయితే అతడు తన ఆత్మను పోగొట్టుకొనినచో వేరేమి సంపాదించుకొనినను వ్యర్థమే!

ఎవరైతే తమ ఆత్మ యొక్క వాంచల యెడల అన్నింటి కంటే చిన్న చూపును కలిగియుంటారో వారు ఎంతో దౌర్భాగ్యులు.

మన ఆత్మకు ఏది సహాయమపడునో మరియు ఏది హాని చేయునో గమనించుటకు మన ఆత్మ స్థితిపై మనము బహు జాగ్రత్త కలిగియుండుటయే మనము కలిగియున్న అత్యంత జ్ఞానము

ఒకవేళ నీవు నీ సమయాన్ని కోలిపోతే నీ నిరీక్షణను కోలిపోవుదువు; మరియు నీ నిరీక్షణను కోలిపోతే నీ ఆత్మను కోలిపోవుదువు; మరియు నీ ఆత్మను కోలిపోతే అది ఎప్పటికిని విడుదల చేయబడదు. నీ నిరీక్షణను కోలిపోతే అది ఎన్నటికిని తిరిగి సంపాదించలేవు; మరియు నీ సమయాన్ని నీవు కోలిపోతే అది ఎన్నటికిని తిరిగి రాదు.

హృదయం మరియు మనస్సాక్షి

సున్నితమైన దేవుని కృపలు, మానవుని మొండి హృదయాన్ని బ్రద్దలు చేయును.

విరిగిన హృదయము తిరిగి అతికినంత వేగముగ కఠిన హృదయము పగలదు. చెడ్డ మనస్సాక్షిని కలిగి మెప్పుపొందుటకన్న మంచి మనస్సాక్షి కలిగి మందలించుట మేలు.

మనస్సాక్షి హెచ్చరికలు వినుట మంచిది. లేనిచో దాని గాయమును అనుభవించవలసి యుండును.

దేవుని నుండి వచ్చిన మాట, క్రీస్తు చూచిన చూపు, పరిశుద్ధాత్మ యొక్క స్పర్శ హృదయమును బ్రద్ధలు చేయును.

J.M.


మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; తరువాత తీర్పు జరుగును. హెబ్రీయులకు 9:27

మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మదాని దయచేసిన దేవుడు యొద్దకు మరల పోవును. ప్రసంగి 12:7

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3:16

మనము మన అపరాదములచే చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహాప్రేమచేత మనలను క్రీసుతతోకూడా బ్రతికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. ఎఫెసీయులకు 2:5

ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు. 1 యోహాను 2:2



"Unto the end of the world..."

నీ ఆత్మ విషయమేమి చేయుదువు?

(What About Your Soul?)

TTV2